# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 77 | వరంగల్ | బుధవారం, 03 డిసెంబర్ 2025 | పేజీలు : 03






## రాజ్‌భవన్ పేరు మార్పు..

- ఇక లోక్ భవన్..

2




2

పల్లెల్లో సర్పంచి ఎన్నికల సందడి కోలాహలంగా మారింది. నామినేషన్ల ప్రక్రియ మూడో దశకు చేరడంతో ఎటుచూసినా సందడి వాతావరణం కనిపిస్తుంది. అధికార విపక్ష పార్టీలకు చెందిన ఆశావాహుల జాబితా భారెడంత ఉండడంతో.. అటు బుజ్జగింపుల ప్రక్రియ కూడా కోలాహలంగా సాగుతుంది. గ్రామం నడిబొడ్డున ఎటుచూసినా ఈ తరహా సమావేశాలే విరివిగా కనిపిస్తున్నాయి

# పల్లెల్లో సర్పంచి ఎన్నికల సందడి

- ఆశావహుల జాబితా బారెడంతా
- ఈసారి నామమాత్రంగా ఏకగ్రీవాలు
- పాలకుర్తి సర్పంచి అభ్యర్థి ఖరారు కొలిక్కి
- సర్పంచిపై గౌడ సామాజిక వర్గం నాయకుల కన్ను
- కాంగ్రెస్, బారాసా, బాజాపా నేతలు సై అంటే సై

### నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

# సజావుగా చేపట్టాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- రెండో విడత నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

2 లో




# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# పల్లెల్లో సర్పంచి ఎన్నికల సందడి

- ఈసారి నామమాత్రంగా ఏకగ్రీవాలు
- పాలకుర్తి సర్పంచి అభ్యర్థి ఖరారు కొలిక్కి
- సర్పంచిపై గౌడ సామాజిక వర్గం నాయకుల కన్ను
- కాంగ్రెస్, బారాసా, బాజాపా నేతలు సై అంటే సై



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** పల్లెల్లో సర్పంచి ఎన్నికల సందడి కోలాహలంగా మారింది. నామినేషన్ల ప్రక్రియ మూడో దశకు చేరడంతో ఎటుచూసినా సందడి వాతావరణం కనిపిస్తుంది. అధికార విపక్ష పార్టీలకు చెందిన ఆశావాహుల జాబితా భారెడంత ఉండడంతో.. అటు బుజ్జగింపుల ప్రక్రియ కూడా కోలాహలంగా సాగుతుంది. గ్రామం నడిబొడ్డున ఎటుచూసినా ఈ తరహా సమావేశాలే విరివిగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నాయకుల అభ్యర్థుల లిస్టు ఎక్కువగా ఉండడంతో కీలక నేతలు ఆయా అభ్యర్థులను పిలిచి బుజ్జగిస్తున్నారు. ప్రత్యామ్నాయ పదవులు, ఇతరత్రా అవకాశాలు ఇచ్చేలా హామీల వర్షం కురిపిస్తున్నారు. దీంతో పోటీ చేసే ప్రధాన అభ్యర్థుల లిస్ట్ కూడా కొలిక్కి వస్తోంది.

## కొలిక్కి వచ్చిన పాలకుర్తి అభ్యర్థి

నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తి సర్పంచి పదవి పోటీకి ప్రధాన పార్టీల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. రెండంకెల సంఖ్యలో



అభ్యర్థులు పోటీ చేయడానికి ఆసక్తి చూపుతారు. ముఖ్యంగా ప్రధాన పార్టీల నుంచి సీనియర్ నేతలు సైతం బరిలో ఉంటుంటారు. అలాంటి డిమాండ్ పాలకుర్తి సర్పంచి పదవికి ఉండడంతో ఈసారి కాంగ్రెస్ బారాస, భాజపాల నుంచి అభ్యర్థులు పోటీలో ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానంగా పాలకుర్తికి ఐదుగురు బరిలో ఉండగా ఓ కీలక అభ్యర్థి పేరు ఖరారు అయినట్లు తెలుస్తోంది. బారాస నుంచి ఏక్ నిరంజన్ పోటీలో ఉండుండగా.. భాజాపా నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీలో సిద్ధంగా ఉన్నారు. మరి ఎవరికి విజయం వరిస్తుందో మరికొన్ని రోజులపాటు వేచి చూడాల్సిందే. మరోపక్క పాలకుర్తిలో గౌడ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఈసారి సర్పంచ్ పీఠంపై కన్నేశారు. ప్రధాన పార్టీల నుంచి వారే బరిలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో చౌరస్తాలో నలుగురు నోట్లలో ఈసారి గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలకు సర్పంచి పీఠం దక్కుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

## నేటి నుంచి మూడో విడత నామినేషన్ ప్రక్రియ

3వ తేదీ నుండి 5వ తేదీ వరకు దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు సంబంధించిన 91 గ్రామపంచాయతీలు, 800 వార్డులకు నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, ఎన్నికల సంఘం తెలిపింది. నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.



### నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

# సజావుగా చేపట్టాలి : కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ:** ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు.. మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి.. జనగామ మండలం వడ్లకొండ, నర్మెట్ట మండలం నర్మెట్ట, మచ్చాడు, తరిగొప్పుల మండలం పోతారాం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రెండవ విడత నామినేషన్ ప్రక్రియను అలాగే హెల్ప్ డిస్క్ లో అధికారుల పనితీరును జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాల పరిశీలనలో భాగంగా ఏయే ఏయే పత్రాలను పరిశీలిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పత్రాల పరిశీలన వేగవంతంగా జరగాలని, హెల్ప్ డెస్క్ లో తగు సిబ్బందిని పెట్టుకొని నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఉండే సలహాలను నివృత్తి చేసి.. నామినేషన్ దాఖలు చేసేందుకు వారికి సహకరించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరింత సమర్థవంతంగా నామినేషన్ ప్రక్రియ ను నిర్వహించేందుకు...మాస్టర్ ట్రైనర్లను కూడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్తగా అన్ని సరిగ్గా చెక్ చూసుకోవాలన్నారు.

### హన్మంతాపూర్ పాఠశాలకు

# మౌలిక వస్తువుల వితరణ

**పాలకుర్తి వాణి, జనగామ :** పాఠశాలలో మౌలిక వసతి సదుపాయాలు కల్పనకు దాతలు అందించే సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అవసరాల కోసం 12 వేల రూపాయల విలువైన మైక్ సెట్, కుర్చీలు, టేబుల్, స్టేషనరీ, క్యాష్ అవార్డులను లయన్ పబ్బా చంద్రశేఖర్ లయన్స్ క్లబ్ జనగామ జిల్లా చైర్మన్ అందజేసిన వాటిని స్వీకరించిన ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ సంపాదించడం ముఖ్యం కాదు, అందులో ఎంతో కొంత సహాయం చేయడం అనేది ముఖ్యమని అన్నారు. తమ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాపరమైనవి అందించుటకు తమ వంతుగా 15 సంవత్సరాలుగా తాను పనిచేస్తున్న పాఠశాలకు వితరణ చేయడం తన అదృష్టమని తెలిపారు. పదిమందికి సహకరించే తపన మనిషిలో ఉంటే జన్మ సార్ధకము చేకూరుతుందని తృప్తినిస్తుందని తెలిపారు. దాతలు విద్యార్థులకు చేయుత నందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని, క్రియేటివిటీ పెంచుతుందని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు అందించే సహకారం మరువలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు, అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ, కార్యదర్శి సురేష్, కోశాధికారి సూదగాని ప్రవీణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు పి.విద్యావతి, తుమ్మ ఆరోగ్యమ్మ , అంగన్వాడి టీచర్స్ మమత ,సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## తెలంగాణ గవర్నర్ నివాసం పేరులో మార్పు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ : ఇప్పటివరకు తెలంగాణ రాజ్ భవన్ గా ఉన్న గవర్నర్ నివాసం ఇక నుండి లోక్ భవన్ గా మార్పు చెందనుంది.కేంద్రం ఆదేశాల మేరకు పేరు మార్పు చేస్తున్నారు.కేంద్ర హోమ్ శాఖ ఇందుకు సంబంధించిన అధికారిక ఆదేశాలను జారీ చేసింది.**



# పదవీ విరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. కమిషనరేట్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సీపీ మాట్లాడుతూ.. సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ, సురేంద్ర, ఆర్.ఐ సతీష్, స్పర్జన్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# గ్రామ పాలన అధికారుల సంఘం ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం లోని తహసిల్దార్ సమక్షంలో పాలకుర్తి మండలం లోని నూతన గ్రామ పాలన అధికారుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు బోయిని రాజయ్య మల్లంపల్లి GPO, ఉపాధ్యక్షులు తాటికాయల రాజ్యయ్య వల్మిడి GPO,ప్రధాన కార్యదర్శిగా పెండ్లి రేణుక పాలకుర్తి GPO, కోశాధికారిగా ముప్పిడి కర్ణాకర్ మంచూపుల GPO,కార్యవర్గ సభ్యులు, టి శ్రావణి, ఎం ముదేశ్, ఎం. రాజు, పి. జ్యోతి, జి. రాము, ఎస్. సువర్ణ, ఏ. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.







# గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపక కార్యక్రమానికి జనగామ

- మహిళలు, యువత, రైతులకు లబ్ధి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** వలసలను నిరోధించడానికి.. గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపకత కార్యక్రమానికి జనగామ జిల్లా ఎంపికయింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం తెలిపారు. గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచి.. మహిళలను, యువతను, రైతులని మరింత సంపన్నంగా.. స్థితిస్థాపకంగా మార్చేందుకు.. కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్ లో రూరల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రటరీ కి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్* పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్థితి గతులను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కార్యక్రమం ద్వారా గ్రామీణ శ్రామిక శక్తికి కొత్త నైపుణ్యాలను అందించడం,అలాగే ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం,వ్యవసాయం, ఇతర గ్రామీణ సంస్థలను మెరుగుపరచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం తదితర అంశాలకు సంబందించిన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.

# స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**పాలకుర్తి వాణి, భూపాలపల్లి :** 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అండర్ 17 బాలబాలికల సెలక్షన్ పోటీలు నిర్వహించారు. స్థానిక సింగరేణి అంబేద్కర్ లో ముఖ్య అతిథులు డీఈవో రాజేందర్ ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి దాదాపు 450 మంది బాలలు బాలికలు పాల్గొన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి అతి త్వరలో జరిగే మహబూబ్నగర్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ లావుడ్య జైపాల్ తెలిపారు. కార్యక్రమంలో పిడి పీటీలు రమేష్ రాజయ్య, సురేష్ సాంబమూర్తి, సరస్వతి, అన్వర్ మమత, కోటి సాంబరాజు, రియాజ్ వెంకటేష్ పాల్గొన్నారు.



# తనిఖీలు నిర్వహించిన డీఎంహెచ్వో

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మంగళవారం నాడు ఖానాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఉద్యోగులు నిర్వహిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టును పరిశీలించి చేరుకోవలసిన లక్ష్యాల గురించి తగు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట పరిధిలోని మైనార్టీ స్కూల్ నర్సంపేటలో నిర్వహిస్తున్న కిషోర్ రక్ష ప్రోగ్రామ్ పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న స్క్రీనింగ్ పద్ధతులను వివరిస్తూ, ప్రతి విద్యార్థికి ఎలాంటి వ్యాధి లక్షణాలున్న తగిన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు శారీరక, మానసిక, సామాజిక అంశాలపై మంచి దృక్పథం కలిగి మంచి పౌరులుగా తయారు చేసే బాధ్యత అందరి పైన ఉంటుందని, ప్రతి ఒక్క ఉద్యోగి వారి ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఖానాపురం , బానోజీపేట వైద్యాధికారులు, సిబ్బంది, మైనార్టీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341